తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
28 సెప్టెంబర్ 2025
పేజీలు : 08
Follow :





# జెడ్పీటిసి, ఎంపిపి స్థానాలకు రిజర్వేషన్ల కేటాయింపు

**• రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రక్రియ**

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 27(జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్పీటిసి, ఎంపిపి స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా పరిషత్ ముఖ్యకార్య 2025 అధికారి అదనపు జిల్లా ఎన్నికల అధికారి ఎం సంపత్ రావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్పీటిసి, ఎంపిపి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్పీటిసి, ఎంపిపి స్థానాల కొరకు ఎస్సీ, ఎస్టీ, బిసి, అన్ రిజర్వడ్ కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్ ఈ ఈ ఈ పి సి) ప్రకారం బిసి రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 10 జెడ్పీటిసి స్థానాలకు గాను, జెడ్పీటిసి కొరకు 03 ఎస్టీ,02 ఎస్సీ, 04 బిసి, 01 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 05 స్థానాలు మహిళలకు లాటరీ పద్ధతిన కేటాయించడం జరిగింది. జిల్లాలో ఎంపిపి మొత్తం 09 స్థానాలకు గాను 04 ఎస్టి, 01 ఎస్సి, 03 బిసి, 01సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 03 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బాపూజీ కృషి

**భూపాలపల్లి లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



భూపాలపల్లి, సెప్టెంబర్ 27, (జనం సాక్షి): బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం కృషి చేశారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. శనివారం భూపాలపల్లి మంజూరునగర్ లోని పాత కలెక్టరేట్ కూడలిలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ తొలితరం ఉద్యమనాయకుడిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయవేత్తగా ఎంతో పేరు తెచ్చుకున్న బాపూజీ జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. బహుజన నేతగా పద్మశాలీలను సంఘటితం చేసేందుకు ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం నాడు మంత్రి పదవికి కూడా రాజీనామా చేసి మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి కలిగించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ కన్వీనర్ ఎలగొండ రాజేంద్రప్రసాద్, కో కన్వీనర్లు అడ్డగట్ల శ్రీధర్, గూట్ల తిరుపతి, ఇప్పకాయల నరసయ్య, సీనియర్ జర్నలిస్టులు మెండు రవీందర్ , అంకం నరసయ్య ,పద్మశాలి సంఘం నాయకులు భాగవతం బిక్షపతి, గోనె భాస్కర్, భీమనాదుల సత్యనారాయణ, కుసుమ కృష్ణమోహన్, షేర్ కుమార్, కుసుమ సుధాకర్, బాసాని వెంకటేశ్వర్లు, చిప్ప సాయిరాం, కొలిపాక ప్రసాద్, కేతన్ అనిల్ కుమార్, పేరాల వెంకటేశం, వంగ కుమారస్వామి, బొద్దుల శంకర్, వావిలాల రమేష్, గాదె రమేష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమరయోధులు మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య, రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ బాసాని చంద్రప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల శంకర్, రాష్ట్రీ కార్యాలయం ఇన్చార్జ్ వడిచెర్ల మారుతి, మీడియా ఇంచార్జ్ మామిడాల సంపత్, బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ జిల్లా కోఆర్డినేటర్ కొత్తూరు రవీందర్, నాయకులు ముల్కల సురేష్, రేణిగుంట్ల మహేష్ హాజరై విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. కలెక్టరేట్ లో.భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడీవోసీ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మిగతా 9లో..

# తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి ప్రత్యేక స్థానం

**• జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పిస్తూ ప్రకృతిలో లభించే పూలను బతుకమ్మగా పేర్చి దేవతగా పూజించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలలో జిల్లా కలెక్టర్ సతీమణి స్వస్తిక, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ మహిళ ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రకృతిలో లభించే పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి రోజుకు ఒక తీరుగా పూజించి ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పించడం ద్వారా తెలంగాణ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరుగుతుందని తెలిపారు.ప్రకృతిని పూజించే సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ వేడుక అని అన్నారు. మహిళలందరూ కలిసి సంతోషంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా అనేక చేయూత పథకాల ద్వారా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళ ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి నృత్యం చేసి అందరిలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.



# జిల్లా కోర్టులో బతుకమ్మ సంబరాలు

**• ప్రారంభించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దిలీప్ కుమార్ నాయక్**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఆర్ దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి అఖిల లు బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది, న్యాయవాదులు ఉత్సహంగా పాల్గొని బతుకమ్మ ఆటలు ఆడారు. ఆద్యంతం ఉత్సహభరితంగా గడిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి వి. శ్రావణ్ రావు, మహిళా కార్యదర్శి ప్రియాంక, లైబ్రరీ సెక్రటరీ కంప అక్షయ, కోశాధికారి మంగళపల్లి రాజ్ కుమార్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందారపు శివకుమార్, కే.సుధారాణి, కనపర్తి కవిత, కోర్టు సిబ్బంది, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# లంబాడి జాక్ కన్వీనర్‌గా బోడ మురళి నాయక్

## ప్రధాన కార్యదర్శిగా మూడు రమేష్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):** లంబాడి జాక్ మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. నర్సంపేట డివిజన్ లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్, కో కన్వీనర్ ఆంగోతు భద్రయ్య, తేజావత్ వాసు నాయక్, భూక్య జగన్ నాయక్, గుగులోతు కిషన్ నాయక్ ల ఆధ్వర్యంలో లంబాడి జేఏసీ మండల కన్వీనర్ గా బోడ మురళి నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మూడు రమేష్, మండల ఉపాధ్యక్షులుగా గుగులోత్ కిరణ్, కమిటీ గౌరవ సలహాదారులుగా బానోతు పత్తి నాయక్, బానోతు లాల్ సింగ్, భూక్య రవీందర్, బోడ సమ్ము నాయక్, అంగోతు వీరా సింగ్, బానోత్ గణేష్, భూక్య కిషన్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బోడ మురళి నాయక్ మాట్లాడుతూనాపై నమ్మకంతో నాకు ఈ పదవిని అప్పజెప్పినందుకు కమిటీ పెద్దలకి, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.లంబాడి జాతి ఆత్మగౌరవాన్ని దెబ్బతినేలా లంబాడీలు అంటే తక్కువ చూపు ఎవరైనా చూస్తే వారిపై లంబాడి జాతి అంతా ఏకమై లంబాడి ఆత్మగౌరవ పోరాటాలు మొదలు పెట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో గుగులోతు రాజేందర్ నాయక్, దారావత్ రమేష్ నాయక్, గుగులోతు రమేష్ నాయక్, గుగులోతు విజేందర్ నాయక్, దారావత్ రఘు నాయక్, దారావత్ సుభాష్ నాయక్, భూక్యా రాజు నాయక్, గుగులోతు శేఖర్ నాయక్, మూడు లక్ష్మణ్ నాయక్, దరంసోత్ వెంకన్న నాయక్, నరేష్ నాయక్, గుగులోతు రాజు నాయక్, మూడు భీకు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

## మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం



**భీమదేవరపల్లి సెప్టెంబర్: 27(జనం సాక్షి)** స్వస్త్ నారి,సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భీమదేవరపల్లి మండలంలోని శనివారం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళల కు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిర ంలో స్త్రీ వైద్య నిపుణులు డా. మధురిమ మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన వైద్య సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. ప్రదీప్ రెడ్డి, సిబ్బంది మల్లీశ్వరి రత్నభారతి,జ్యోతి,కళ వనజ,రాజు మహేందర్,సురేందర్ శిరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే ఆశాకార్యకర్తలు పుత్లీలు కూడా పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ



**ఖానాపూర్ సెప్టెంబర్ 27 (జనం సాక్షి)**రానున్న పం చాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధి కారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ప్రత్యే క శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఈ శిక్షణ తరగతుల్లో సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంపీడీవోలు, ఎంపీఓలు, మాస్టర్ ట్రైనర్లు ఎన్ని కల నిర్వహణ పై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణ, ఓటింగ్ యంత్రాల వినియోగం తదితర అంశాలపై వివరించారు. సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు రమాకాంత్, రమేష్, సునీత, అరుణ, ఎంపీఓలు రత్నాకర్ రావు, అనిల్, రవిరాజ్, రమేష్ రెడ్డి, విద్యాశాఖ సమన్వయ కర్తలు లింబాద్రి, లక్ష్మారెడ్డి, వినోద్ లతోపాటు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## మానుకోట జిల్లా కో -ఆర్డినేటర్ చింత రమేష్.డాక్టర్ వీరన్న

**గూడూరు,సెప్టెంబర్27(జనంసాక్షి):**తెలంగాణ సంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించే ప్రతీకగా బతుకమ్మ పండుగని జిల్లా కో-ఆర్డినేటర్ చింత రమేష్,సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ డాక్టర్ వీరన్న అన్నారు.శనివారం గూడూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు బతుకమ్మ పండుగ విశిష్టతను గురించి మాట్లాడుతూ బతుకమ్మ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా రంగురంగుల పూలను సేకరించి,సాంప్రదాయ కళా ప్రతిభతో బతుకమ్మలను చక్కగా పేర్చి,డీజే ఆటపాటలతో డాన్సులు వేస్తూ,పండుగ వాతావరణాన్ని సృజనాత్మకంగా రూపొందించారు.అనంతరం సామాజిక ఆరోగ్య సిబ్బందిని శాలువాతో సన్మానించి, బహుమతులను ప్రధానం చేశారు.ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నివాళులర్పించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ సెప్టెంబర్ 27 (జనం సాక్షి)**దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా మసులుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజల గుండెల్లో నిలిచిపోయిన బాపూజీ ఆశయాలు ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. పద్మశాలి సంఘ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. మీలో ఒకడిగా నన్ను చూసుకోవాలని ఎలాంటి కష్టం వచ్చినా నా తలుపు తట్టండని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ పడిగెల భూషణ్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, ఏఎంసి వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్, రాజురా సత్యం, పద్మశాలి సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అడ్డగట్ల రాజన్న, ఎనుగందుల రమణయ్య, కార్యవర్గ సభ్యులు ఆర్.భీమేశ్వర్, బి.అనిల్, ఆర్. చిన్న భీమన్న, యన్.రమేష్, ఎ.రాజేందర్, బి.సునిల్, వి.రాజన్న లతో పాటు పద్మశాలి సంఘ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా.. డిసిసి అధ్యక్షులు కుచాడీ శ్రీహరిరావ్



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్27(,జనంసాక్షి)** దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలంలోని కదిలి గ్రామంలో గల సుప్రసిద్ధ శ్రీ మాత అన్నపూర్ణ పాపారేశ్వర స్వామి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం శనివారం ఘనంగా జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగు రవి కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ గా నార్వాడే వెంకట్రావు, ధర్మకర్తలు పదవి బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ తో పాటు ధర్మకర్తలు పట్కూరి సుధ, లింగన్న, ఆలూరి రమేష్,,చిన్న భోజన్న,ప్రతిభా భారతి, షిండే అనురాధ,లను డీసీసీ అధ్యక్షులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కదిలి ఆలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉందని, అటవీ అధికారులతో మాట్లాడి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ఈఓ భూమయ్య, నిర్మల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి వివిధ మండల పార్టీ అధ్యక్షులు వోడ్నాల రాజేశ్వర్ తక్కల విద్యాసాగర్ రెడ్డి భుజంగ శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కోంద్రు రాంరెడ్డి,మాజీ ఎంపీపీ పాల్దే అనిల్,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, కుంట వేణుగోపాల్, వివిధ ఆలయాల చైర్మన్లు కొండ శ్రీనివాస్ గంగోని భురాజ్,ఆలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చిట్యాల, సెప్టెంబర్ 27 ( జనంసాక్షి)** అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాను మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ యువజన సంఘాన్ని జేబీ రాజు నిర్మించి, రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనగారిన వర్గాల అభివృద్ధి కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి చేసినట్లు చెప్పారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ కులాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని చెప్పారు. అగ్రవర్ణాల, భూస్వాముల ఆగడాలను అరికట్టడానికి అంబేద్కర్ సంఘం ఏర్పడిందని స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం సాంస్కృతిక కార్యదర్శి దాసారపు నరేష్ ,నాయకులు అంబేద్కర్ వాదులు గడ్డం సదానందం, పర్లపల్లి కుమార్, అంబాల రాజు, పాముకుంట్ల చందర్, గుర్రం తిరుపతి, మైదం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**పరకాల, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):**పరకాల మున్సిపల్ కార్యాలయంలో శనివారం రోజున సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ కే .సుష్మ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో కార్యాలయ ఆవరణలో బతుకమ్మలను పేర్చి మహిళా ఉద్యోగులు ఆటపాటలతో వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, బతుకమ్మ పండుగ కీర్తిని తెలియజేయుటకు పట్టణ వీధులలో పెద్దపెద్ద బతుకమ్మలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు పాడి పంటలతో, సుఖసంతోషాలతో జీవనం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ ట్రోపికి వాస్విక్ ఫౌండేషన్ సహకారం



బచ్చన్నపేట సెప్టెంబర్ 27 ( జనం సాక్షి):జనగామ జిల్లా కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/ కాలేజ్ లో 69 వ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 19 విభాగంలో ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను గత గురువారం రోజు నుండి వాస్విక్ ఫౌండేషన్ సహకారం తో నిర్వహించడం జరిగింది ఫైనల్ మ్యాచ్ ముగి యడంతో విజేతలకు బహుమతులు అందించిన అనంతరం వాస్విక్ ఫౌండేషన్ ప్రతినిధి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమమైన ప్రతిభ కనబరుస్తూ దేశ స్థాయిలో ఆడాలని తెలిపారు. క్రీడా నిర్వాహకులు ప్రిన్సిపల్ శ్రీనివాస్, %ాణ% కిషన్, వేణుమాధవ్ మాట్లాడుతూ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీని విజయవంతంగా నిర్వహించడం జరిగింది దీనికి పూర్తిగా సహాయ సహకారాలు అందించి అలాగే ప్రతిరోజూ సుమారు 300 మంది క్రీడాకారులకి మూడు పూటల పౌష్టికాహారాన్ని మేము అడగగానే అందించిన వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ ఛైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ గౌరవ సలహాదారు దునుకు వేల్పాద్రి ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి ఎస్.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్స్ రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుగులు వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 27 ( జనం సాక్షి ) :చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంకటేశ్వరస్వామి దేవస్థా నంలో శనివారం రోజున పురస్కరి ంచుకొని శ్రీ స్వామివారి కల్యాణము వేద మంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.వివిధ గ్రామా లనుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కళ్యాణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు రత్నాకర్ రెడ్డి, డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, గోలి రాజ శేఖర్, గణగోని రమేశ్, దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా, మహేష్, రాజ శేఖర్, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఘనంగా జయంతి ఉత్సవాలు

### డి.ఎస్.పి సూర్యనారాయణ



కాటారం, సెప్టెంబర్ 27, (జనం సాక్షి): ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు అమూల్య మైనవని కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారేపల్లి కూడలిలో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బాపూజీ 110 వ జయంతి ఉత్సవాలను కాటారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పి సూర్యనారాయణ, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కోట రాజబాబు గౌడ్, మహదేవపూర్ సింగిల్ విండో సొసైటీ ఛైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, ఓ బి సి అధ్యక్షులు పోలు మొండయ్య, యూత్ నాయకులు కటకం అశోక్, విశిష్ట అతిథులుగా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, మాజీ జెడ్పిటిసి ఆంగోతు సుగుణ, మాజీ ఎంపీటీసీ జాడీ మహేశ్వరి, పిల్లమారి త్రివేణి, యూత్ నాయకులు చీమల రాజు తదితరులు పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పేదలకు, సఫాయి కార్మికులకు పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు దోమల సమ్మయ్య, నాయకులు మాచర్ల రాజేందర్, కొండా వెంకటేశ్వర్లు, పులి అశోక్, గాదె రమేష్, దాసరి గట్టయ్య, పలనాటి బలరాం, వలస వెంకటేశ్వర్లు, అమృతం సంతోష్, మాచర్ల సత్యం, ఎలగం సత్యనారాయణ, కనుకుట్ల తులసి శ్రీనివాస్, పల్నాటి రాజయ్య, మోత్కూరు రవి, ఎలగం రాజేశం, గుడిమల్ల శ్రీనివాస్, బత్తుల రాజశేఖర్, సురేష్, బాబు, గాదె వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నో ప్రజా పోరాటాలు చేసిన చరిత్ర బాపూజీది

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి) :ఎన్నో ప్రజా పోరాటాలు చేసిన చరిత్ర కొండా లక్ష్మణ్‌బాపూజీదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా భూపాల పల్లి జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి గండ్ర వెంకటరమణా రెడ్డి పూలమాల వేసి, నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయనమాట్లా డుతూ కొండా లక్ష్మణ్‌బాపూజీ పోరాట స్ఫూర్తిని భావితరాల యువత పునికి పుచ్చుకుని ఆదిశగా పని చేయాలని కోరారు.స్వాతంత్ర్య ఉద్యమం నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఎన్నో ప్రజా పోరాటాలలో పోరాడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్ ఎలగొండ రాజేంద్రప్రసాద్, కో కన్వీనర్ అడ్డగట్ల శ్రీధర్, గొర్లవీడు గ్రామ సీనియర్ నాయకులు నర్సయ్య, పద్మశాలి కుల పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా జెడ్.పి.టి.సి, ఎంపిపి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు




వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 27(జనంసాక్షి): వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలోఅదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డిలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు శనివారం రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 11 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్.పి.టి.సి. కొరకు 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది .ఎంపీపీ రిజర్వేషన్లు ఖరారు...జిల్లాలో ఎం. పి. పి.మొత్తం 11 స్థానాలకు గాను 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆది కర్మయోగి అభియాన్ - ధజ్ గోవా పథకం పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం



ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 27(జనంసాక్షి).జిల్లా లోని ఏటిడబ్ల్యూఓ కార్యాలయం లో ప్రధానమంత్రి ప్రారంభించిన ఆది కర్మయోగి అభియాన్– ధజ్ గోవా పథకం పై శనివారం మండల స్థాయి 'ఆది సహాయ యోగి' ల శిక్షణ కార్యక్రమానికి హాజరైన జోగురాం నాయక్ తేజావత్ (బంజారా సేవా సమితి సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ మరియు హైకోర్టు లాయర్) హాజరు కావడం జరిగినది. వారు ఈ శిక్షణా కార్యక్రమం లో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ గిరిజనుల అభివృద్ధి కొరకు మరియు గిరిజన వ్యక్తుల మరియు సంస్థల సాధికారత సాధించడం కొరకు బడ్జెట్లో 79 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని ఈ పథకం మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ సారథ్యంలో ఐటీడీఏ సౌజన్యంతో ములుగు జిల్లాలోని 10 మండలాలలో ఉన్న గిరిజన గ్రామాలను సందర్శించి ఆ గ్రామాల స్థితిగతులను వారికి ఉన్న సమస్యలను గుర్తించి గ్రామసభ ఆమోదించిన పనులను ఐటీడీఏ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పనుల జాబితాను పంపించడం జరుగుతుందని దీనికొరకు మండల స్థాయి ఆది సహాయ యోగి లు అందరూ సిద్ధంగా ఉండాలని ఈ పథకం ద్వారా రాబోయే ఐదు సంవత్సరాలలో వెనుకబడిన గ్రామాల అభివృద్ధికి మనమందరము స్వచ్ఛందంగా కోయగూడాలు మరియు తాండాలను ఈ పథకం ద్వారా అభివృద్ధి చేయడానికి అందరూ స్వచ్ఛందంగా పని చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కో ఆర్డినేటర్, సేన నాయక్, జిల్లా కోఆర్డినేటర్ ధరమ్ సింగ్, జయశంకర్ జిల్లా కోఆర్డినేటర్ చిన్నబాబు, గ్రామస్థాయి మండల స్థాయి కర్మ యోగిలు రాజు, సురేష్, రాజ్ కుమార్, రవి వర్మ, రాహుల్, కుమారస్వామి, సహాయ యోగిలు రాజేందర్, విద్యాసాగర్ తదితరులు ఈ శిక్షణ లో పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా కౌట్ల బి గ్రామ రోడ్డు... పట్టించుకోని అధికారులు

సారంగాపూర్,సెప్టెంబర్27(జనం సాక్షి) నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో వెళ్లే ప్రధాన రహదారి రోడ్డు అధ్వానంగా మారాయి. గుంతల మయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ఏటా వర్షాకాలంలో వాహనదారుల పరిస్థితి దయనీయంగా మారింది రోడ్డెక్కితే రోదనే మిగులుతుంది. మోకాళ్ళ లోతు గుంటలు పడి వాటిలో వర్షపు నీరు నిలిచిపోతుంది. నిర్మల్ నుండి స్వర్ణకు వెళ్లే రహదారి కౌట్ల బి గ్రామంలో రోడ్డు ప్రమాదకరంగా మారింది నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. పలువురికి గాయాలయ్యాయి. రాత్రి సమయంలో వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులు రోడ్ల మరమ్మత్తులపై దృష్టి సారించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తును ప్రారంభించి రోడ్లపై నీరు రాకుండా నాణ్యమైన రహదారిని నిర్మించాలని వాహనదారులు స్థానిక ప్రజలు

## జైపూర్ ఎస్టీపిపిలో మెగా బ్లడ్ డొనేషన్ శిబిరం



జైపూర్, సెప్టెంబర్ 27 (జనంసాక్షి): అక్టోబర్ 1న జాతీయ రక్తదాన దినోత్సవంను పురస్కరించుకొని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్లో శనివారం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు కమాండెంట్ చంచల్ సర్కార్, అసిస్టెంట్ సుధీష్ జాకర్, ఇన్చార్జ్ బాలసుబ్రహ్మణ్యం, దివార్ గార్డ్లతో పాటు సింగరేణి పవర్ ప్లాంట్ అధి కారులు సమన్వయంతో నిర్వహించారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో అధికారు లు, ఉద్యోగులు రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్కు అందజేశారు. ఈ రక్తాన్ని ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న థలసేమియా పిల్లలకు ఉచితం గా అందజేయబడుతుంది అని నిర్వాహకు లు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ కాసర్ల శ్రీనివాస్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సురేష్, శిరీష, హరీష్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీరప్ప ఆలయ నిర్మాణానికి భూమి పూజ

• ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 27,(జనంసాక్షి): దిలావర్ పూర్ మండల కేంద్రం లో శనివారం రూ. 20. లక్షలతో బీరప్ప ఆలయ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. అనంతరం గ్రామం లోని ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, ముత్యం రెడ్డి, వీరేష్, మండల అధ్యక్షులు నర్సారెడ్డి, నాయకులు శైలేశ్వర్, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన డిసిపి

శ్రీరాంపూర్ (జనంసాక్షి): మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆకస్మికంగా సందర్శించి సిఐ వేణు చందర్,ఎస్సై సంతోష్ లను స్టేషన్ వివరాలను అడిగి స్టేషన్ రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా డీసీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి రిసెప్షన్ డ్యూటీలు నిర్వహిస్తున్న మహిళా సిబ్బంది బాధితులు వచ్చినప్పుడు ఏ విధం గా వారి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారని,క్రైమ్,లా అండ్ ఆర్డర్ సమస్యలు,సిసి కెమెరాలను పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎల్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదు పై సత్వరం స్పందించి సేవలు అందించాలని,రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్ వ్యక్తుల మీద మరింత శ్రద్ధ ఉంచి చట్ట విరుద్ధంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు.దసరా,దుర్గా మాత నవరాత్రి పండుగల సందర్భంగా పోలీసు స్టేషన్ సిబ్బంది అన్ని వేళల్లో పెట్రోలింగ్ పక్కగా నిర్వహించాలని తెలిపారు.




# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రత్యేకం బతుకమ్మ

• భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఔన్నత్యానికి బతుకమ్మ పండుగ ప్రత్యేకం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలతో, కలెక్టరేట్లో వివిధ శాఖల మహిళా ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే బతుకమ్మ ఆడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ, మన సంస్కృతి, సాంప్రదాయాలను, తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటుతోందని అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతితో ముడిపడి ఉన్న ఒక ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, ప్రజల ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఎంగిలి పూల నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులలో ఆడబిడ్డలు అందరూ కలిసి బతుకమ్మ పాటలతో పండుగ జరుపుకుంటారని, ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పాటుపడిన మహనీయుడు బాపూజీ : మహేశ్వరరెడ్డి



నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్27,(జనంసాక్షి): స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని వారి విగ్రహానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన గొప్ప మహనీయుడని కొనియాడారు, వారు స్వాతంత్ర్య ఉద్యమంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించారని అన్నారు. పౌరహక్కుల ఉద్యమ సత్యాగ్రహంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో, వందేమాతరం ఉద్యమంలో పాల్గొని స్వతంత్ర్య కాంక్షను ముందుకు నడిపారు. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో ఆబిడ్స్ పోస్టాఫీసుపై, కోఠిలో ఉన్న బ్రిటిష్ రెసిడెన్సీపై జాతీయ జెండా ఎగురవేసి సంచలనం సృష్టించారని అన్నారు. వారి ఉద్యమ స్ఫూర్తిని భావి తరాలకు తెలియజేయాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, ముత్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒమన్ దేశంలో బతుకమ్మ సంబురాలు

• దశాబ్ది ఉత్సవాలలో అలరించిన మహిళలు



ఖానాపూర్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి): ఇండియన్ సోషల్ క్లబ్ ఒమన్ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ సంబురాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించినట్లు కన్వీనర్ గుండేటి గణేష్ ఫోన్ ద్వారా తెలిపారు. బతుకమ్మ సంబురాలను పురస్కరించుకొని ఆల్ అమల్ క్లబ్ గాళాలో సుమారు 3000 మంది మహిళలతో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఒమన్ తెలంగాణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలలో ఆడపడుచులు సంప్రదాయ దుస్తులు ధరించి అలరించారన్నారు. ఆడపడుచులు, చిన్నారుల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే బతుకమ్మ సంబురాలలో సంప్రదాయ దుస్తులు ధరించి ఆకర్షించిన చిన్నారులకు ప్రత్యేక బహుమతులు అందజేసినట్లు ఆయన వివరించారు. ఆడపడుచుల కోలాటం బతుకమ్మ సంబురాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచినట్లు తెలిపారు. బతుకమ్మ సంబురాలు ముగింపు సందర్భంగా నిమజ్జనం ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇండియన్ సోషల్ క్లబ్ ఒమన్ లో నిర్వహించిన ఈ సంబురాలలో కో కన్వీనర్ నూనె లక్ష్మణ్‌తో పాటు కోర్ కమిటీ, జాయింట్ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని ఉత్తేజపరితంగా నిర్వహించినట్లు ఆయన వివరించారు.

## రావణ వధ నిలిపివేయాలని వినతి



బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, (జనంసాక్షి): బెల్లంపల్లి పట్టణంలో రావణాసుర వధ నిలిపి వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఉమ్మడి దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వినతిపత్రాన్ని అందజేశారు. రావణాసుర వధ కేవలం బీజేపీ అరెస్సెస్ అనుబంధ సంస్థ అయిన హిందూ ఉత్సవ కమిటీ పేర్లతో వ్యాపారుల దగ్గర రాజకీయ నాయకుల దగ్గర అక్రమ వసూల్లకు పాల్పడుతు న్నారన్నారు. మూల వాసి ద్రావిడ రాజ్యాల చక్రవర్తి, దశగ్రీవుడు, లంకేశ్వరుడుని రావణ దహనాన్ని చేస్తూ పైశాచికానందం పొందుతూ మా ఆత్మగౌరవం దెబ్బతీస్తున్నారన్నారు. వాయు కాలుష్యము, ధ్వని కాలుష్యము వలన ప్రజారోగ్యము దెబ్బతింటుందన్నారు. ప్రతి పండగలు మతసామరస్యంతో ఎలాంటి విభేదాలు లేకుండా అన్నదమ్ముల్లాగా జరుపుకోవాలని, పాలపిట్టను చూసి, జమ్మి చెట్టుకు మొక్కి, అలై బలై తీసుకునే సాంప్రదాయాలను పాటించాలని కోరారు. ఇట్టి రావణాసుర వధకు అనుమతులు ఇవ్వ వద్దని ఎమ్మెల్యేను కోరారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి దళిత సంఘాల అధ్యక్షులు కుంభాల రాజేష్, చిలుక రాజనర్సు, ప్రధాన కార్యదర్శి గోమాస రాజం, ముఖ్య సలహాదారులు ఉండ్రాల మల్లయ్య, బత్తుల రాజలింగు, ఉపాధ్యక్షులు ఆకునూరి రాజకుమార్, కామెర దుర్గయ్య, కారేంగుల మల్లేష్, అంగూరి సుభాష్, కార్యదర్శులు ఏలుక ఆకాష్, కాలేపల్లి నవీన్, గౌరవ సభ్యులు పట్నం చక్రధర్, పాముల రాజలింగు, నంది కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి : డిసిసి అధ్యక్షులు కే.శ్రీహరి రావు



నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్27(జనంసాక్షి): కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా డిసిసి అధ్యక్షులు కే.శ్రీహరి రావు తెలిపారు. కొండా బాపూజీ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం సమీపంలోని కొండా బాపూజీ విగ్రహానికి శనివారం పద్మశాలి కులస్తులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమం,నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కొండా బాపూజీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వారు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు.వృద్ధాప్యంలో సైతం ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడని కొనియాడారు.ఆయన ఆశయాలను మనమందరం ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి,నిర్మల్ ఆత్మ కమిటీ చైర్మన్ కోండ్రు రాంరెడ్డి,కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ అంగూరి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమాత వద్ద మహా అన్నదానం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 27(జనంసాక్షి):** మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలోని మాధవనగర్ కాలనీలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రూపిక సుమన్ తో పాటు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం దుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండేలా చూడాలని గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు దుర్గమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి జల్లే బాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సౌరపు సాంబరాజు, క్యాషియర్ సదిరం వినయ్, ఆర్గనైజర్ మంచాల హరీష్, ప్రచార కార్యదర్శి మంచాల ప్రసన్న కుమార్, కాలెపాక ఎల్లస్వామి, కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు, యువకులు, పాల్గొన్నారు.

# ములుగు జిల్లాకు ప్రత్యేక హెలికాప్టర్

## తక్షణమే ఏర్పాటు చేయాలి

- మంత్రి సీతక్క కి విజ్ఞప్తి
- సిపిఎం నాయకులు గుండెబోయిన రవి గౌడ్



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 27(జనంసాక్షి):** జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల భారీ వర్షాలకు వాగులు పొంగి పొర్లుతున్న దృష్ట్యా ప్రాణనష్టం జరుగకుండా తక్షణమే జిల్లాకు ప్రత్యేక హెలికాప్టర్ ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు గుండెబోయిన రవిగౌడ్ శిశు సంక్షేమ శాఖ మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జిల్లా లో అత్యవసర దృష్ట్యా వాగులు దాటుతుండగా ప్రమాదవశాత్తు పశుకాపరులు మరియు ప్రజలు వాగులో కొట్టుకొని పోవడం జరుగుతుందని రవిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి పరి వాహక మండలాలు అయిన తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు,వెంకటాపూర్ మండలాల లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని రవిగౌడ్ కోరారు. జిల్లాలో డేంజర్ జోన్ వాగులు ఉన్నందున ప్రజల ప్రాణ రక్షణ కోసం తక్షణమే ప్రత్యేక హెలికాప్టర్ ఏర్పాటు చేయాలని గుండెబోయిన రవిగౌడ్ మంత్రి ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బిక్కినేని కొండల్ రావు, పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, (జనంసాక్షి):** పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉం టుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శనివారం ఆయన బెల్లంపల్లి పట్టణ, మండల కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. 77 మంది లబ్ధిదారులకు 77,08,932 రూపాయల విలువ గల చెక్కుల ను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం అని అన్నారు. పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు వెన్నంటి నిలుస్తాయని అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పా టు అందిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, లబ్ధిదా రులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతి పితగా ప్రకటించాలి

- బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి
- బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్



**పాలకుర్తి, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** స్వాతంత్ర ఉద్యమంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో అత్యంత చురుకుగా పాల్గొన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా పోరాడిన ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రకటించడం ద్వారా ఆయనకు సరైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని, బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని శనివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పద్మశాలి కుల సంఘం నాయకులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పెనుగొండ రమేష్, పోపా జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య,తో కలిసి సుధాకర్ పాల్గొని మాట్లాడారు .తొలిదశ,మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. 1969వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. హుస్సేన్ సాగర్ ఒడ్డున జలదృశ్యంలోనే తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరిట హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఆ మహనీయుని పేరిట బీసీ సంక్షేమ భవనం, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. సహకార వ్యవస్థ బలోపేతం చేసి వెనకబడిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. బాపూజీ చరిత్రను భావితరాలకు తెలిసేలా రాష్ట్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాల లో చేర్చాన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు చిదురాల మార్కండేయ, పెనుగొండ వెంకటేశ్వర్లు, చిలుకమారి సోమేశ్వర్, కాటబత్తిని సోమేశ్వర్, చిలుకమారి ఉప్పలయ్య, చిలుకమారి వరప్రసాద్, చిలుకమారి శ్రీధర్,కామారపు సునిల్, చిదురాల దేవేందర్,ఈగ శ్రీను, ఎనగందుల శ్రీనివాస్, వైట్ల పుండరీకుడు మార్గం సారంగపాణి, మార్గం సతీష్, పొన్నాల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.

# తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

- 42 శాతం బిసి రిజర్వేషన్ జీవో చారిత్రాత్మకం
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 27(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించిన సందర్భంగా మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేరుస్తూ బిసి రిజర్వేషన్ 42 శాతం జీవో 9లో చేర్చడం చరిత్రాత్మకమని అన్నారు. ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ సూచన మేరకు దేశంలో బిసిలను రాజకీయంగా సామాజికంగా విద్యా పరంగా అభివృద్ధి సాధించాలని దృఢ సంకల్పంతో మొదటగా తెలంగాణ రాష్ట్రంలో బిసి కుల గణన ను చేపట్టారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసిలకు అండగా ఉండేందుకు ఆహర్నిశలు కృషి చేశారని అన్నారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చారు ప్రమాదాలు నివారించారు

**బోథ్, సెప్టెంబర్ 27(జనంసాక్షి):** రహదారి మీదుండే గుంత చిన్నదే కావచ్చు..ఆది పెద్ద ప్రమాదానికి దారి తీయొచ్చు, చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కన్నా ముందస్తు మేల్కొంటే రోడ్డు ప్రమాదాలను అరికట్టిన వారవుతాం. ఇదే సంకల్పంతో సామాజిక బాధ్యతగా గుంతలు పూడ్చుడానికి స్వచ్ఛంధంగా రావాలన్న సంకల్పంతో బోథ్ మండలం కౌటా(బి) గ్రామానికి చెందిన వివేకానంద యూత్ సభ్యులు మేము సైతం అన్నారు.., వివరాల్లోకి వెళ్తే అంతరాష్ట్ర రహదారి అయిన పోచ్చర క్రాస్ రోడ్ నుండి సొనల మీదుగా మహారాష్ట్ర కిన్వాట్ కు వెళ్ళే అంతరాష్ట్ర రహదారిపై కనుగుట్ట, కౌట గ్రామాల సమీపంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో నిత్యం వాహనదారుల రాకపోకులకు ఇబ్బందికరంగా మారాయి. మరికొందరు ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలయ్యారు. సామాజిక వివేకానంద యువజన సంఘం సభ్యులు స్పందించి మొరంతో గుంతలను స్థానికుల ప్రశంసలకు పాత్రులయ్యారు.

# వరంగల్ మండల రేషన్ డీలర్ల సంఘం

## ఎన్నికలకు రెండు నామినేషన్లు

- అధ్యక్ష పదవికి గజ్జి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి పదవికి కుసుమ రాజేందర్ ల నామినేషన్లు
- నేడు ఇన్నర్ వీల్ క్లబ్ లో ఎన్నికలు



**వరంగల్ ఈస్ట్ సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఎన్నికలలో భాగంగా అధ్యక్ష పదవి కోసం గజ్జి.గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి పదవి కోసం కుసుమ రాజేందర్ ఇరువురు శనివారం తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఈనెల 28న ఆదివారం జరగ వలసిన రేషన్ డీలర్స్ ఎన్నికలకు ఎలెక్షన్ కోఆర్డినేటర్ మందా మహేందర్ కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. వరంగల్ నగరంలోని కొత్తవాడ ఇన్నర్ వీల్ క్లబ్బులో ఎలక్షన్స్ ఉన్నట్లు ఎలక్షన్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ మిత్రులు సీనియర్ డీలర్స్ గోపాల్ రావు , కొమురయ్య , లక్ష్మణ్ , సాంబయ్య, .రాజేందర్ .యాదగిరి, సాగర్. భద్రయ్య, శ్రీకాంత్, నారాయణ, రాజ్ కుమార్, షబ్బీర్,. సాంబయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**ఆత్మకూరు, సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన సమన్వయ కమిటీ సభ్యులు,ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తిగా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేశారు 1947 లో కింగ్ కోటి నుంచి బయటకు వచ్చిన నిజం నవాబుల పైకి బాంబు విసిరిన సంఘటనలో నిందితుడిగా బడుగు బలహీన వర్గాల కోసం రాజకీయ జీవితంలో బడుగు బలహీనతల కోసం తెగించి కొట్లాడిన వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవిని త్యజించిన త్యాగశీలి మలిదశ తెలంగాణ ఉద్యమకారుల కోసం నిలుచునే నీడ లేకుంటే జలదృశ్యం లో ఉన్న తన ఇంటిని సైతం కేరాఫ్ అడ్రస్ గా మార్చి త్యాగం చేసిన వ్యక్తి వారి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరికిరాల వాసు, ఉడుత మహేందర్, రేవూరి జైపాల్ రెడ్డి, హర్షం వరుణ్ గాంధీ, అలువాల రవి తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపల్లిలో ఏసీబీ కలకలం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండ ల కేంద్రంలో శనివారం ఏసీబీ అధికారులు కలకలం రేపారు. లంచం డబ్బులు తీసుకోవడానికి వెళ్లిన టెక్నికల్ అసిస్టెంట్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేశారు. లంచం డబ్బుల కోసం ఏకంగా రైతు ఇంటికి వెళ్లాడో అధికారి. రైతుకు రావాల్సిన బిల్లులు ఇవ్వాలంటే లంచం డిమాండ్ చేయడంతో ఆ రైతు ఇంటికి పిలిచాడు. దీంతో ఎగేసు కుంటూ వెళ్లి మరీ ఏసీబీ వలలో పడ్డాడు కన్నెపల్లి ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్. బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం ఎంపీడీఓ కార్యాలయంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బానోతు దుర్గాప్రసాద్ రైతు గోమాస కిష్టయ్యను లంచం కోసం డిమాండ్ చేశాడు. ఆ రైతుకు పశువుల పాక మంజూరు కాగా దాంట్లో భాగంగా 10,000 రూపాయలు డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించిన రైతు కిష్టయ్య టెక్నికల్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్ను ఇంటికి పిలిచాడు. కన్నెపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ రైతు నివాసంలో పదివేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు నిందితున్ని అరెస్టు చేసి కేసు నమోదు. కాగా అసలు అధికారులు పెద్ద తిమింగలాన్ని పట్టుకోవడానికి ప్రయత్నించి, తిమింగళం పట్టుబడక పోవడంతో చేపను పట్టుకున్నట్లు మండలంలో గుసగుసలు వినబడుతున్నాయి. కాగా ఆ తిమింగళం ఏసీబీ దాడుల రోజే బదిలీ కావడంతో పెద్ద గండం నుంచి తప్పించు కున్నాడని మండల ప్రజలు బహటంగానే చర్చించుకుంటున్నారు. కాగా కన్నెపల్లి మండల కేంద్రంలో ఏసీబీ అధికారుల దాడులతో చుట్టుపక్కల మండలాల అధికారులు అప్రమత్తం అయ్యారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశానికి
### అక్టోబర్ 10 వరకు పెంపు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, (జనంసాక్షి):** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు, సెకండియర్, ఫైనలియర్ అడ్మిషన్ ఫీజు కట్టుటకు గడువును అక్టోబర్ 10వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. ఏకాంబరం తెలిపారు. ఈ మేరకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు ప్రకటన విడుదల చేశారని చెప్పారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల కోసం ఇంటర్మీడియట్ లేదా ఓపెన్ ఇంటర్ లేదా రెండేళ్ల ఐటిఐ లేదా పాలిటెక్నిక్ డిప్లమా చేసిన వారు అర్హులని తెలిపారు. ఆన్లైన్లో అప్లై చేసుకుని ప్రింట్ అవుట్ కు సంబంధిత సర్టిఫికెట్లు జత చేసి కళాశాలలో అందజేయాలని వివరించారు. ఇప్పటికే మూడు విడతలుగా గడువు పెంచారని, విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి త్వరపడి డిగ్రీలో ప్రవేశా నికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్ల ను 9640279766, 9502262490 సంప్రదించాలని కోరారు.

## కదిలి పాపహరేశ్వర ఆలయ నూతన
### పాలక మండలి ప్రమాణ స్వీకారం

- హాజరైన డీసీసీ అధ్యక్షులు కే.శ్రీహరి రావు



**నిర్మల్ రూరల్, సెప్టెంబర్ 27(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం లోని ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ మాత అన్నపూర్ణేశ్వర కదిలీ పాపహరేశ్వర ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు హాజరయ్యారు. ఆలయ అధ్యక్షులుగా నారాప్వేడే వెంకట్రావు,ధర్మకర్తలుగా పట్వారి సుధ,లింగన్న, ఆలూరి రమేష్,చిన్న భోజన్న,ప్రతిభా భారతి,షిండే అనురాధలు బాధ్యతలు స్వీకరి ంచారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.జిల్లాలో కదిలి ఆలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉందని,అటవీ అధికారులతో మాట్లాడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా ని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రవి కిషన్ గౌడ్,ఈ.ఓ భూమయ్య,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి,నాయకులు వోద్నాల రాజేశ్వర్,తక్కల విద్యసాగర్ రెడ్డి,దత్తురామ్ పటేల్, భుజంగ శ్రీనివాస్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ కోండ్రు రానారెడ్డి,మాజీ ఎంపీపీ పాల్దే అనిల్, దేవేందర్ రెడ్డి,కుంట వేణుగోపాల్ ,గండి రామన్న సాయిబాబా ఆలయాల చైర్మన్లు కొండా శ్రీనివాస్,గంగోని భూరాజ్,ఆలయ పూజారులు పాల్గొన్నారు.

# మా తండాలో మా రాజ్యానికి ఐదు సంవత్సరాలు పాడే కట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

- జాదవ్ రమేష్ నాయక్ లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త



**మరిపెడ సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** యాభై శాతం కంటే ఎక్కువ గిరిజన ఓటర్లు ఉన్న స్థానిక సంస్థల యూనిట్ లను గిరిజనులకే కేటాయించాలి లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ అన్నారు. శనివారం వారు ఏర్పాటు చేసుకున్న లంబాడి ఐక్యవేదిక సమావేశంలో రమేష్ నాయక్ మాట్లాడుతూ ఇరవై సంవత్సరాల లంబాడీల సుదీర్ఘ పోరాటం తరువాత మాజీ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర శేఖర్ గిరిజన ఆవాసాలను పంచాయతీ లను చేయడమా జరిగింది, చేసిన సంతోషం ఐదు సంవత్సరాలు తిరగకుండానే 90 శాతం కంటే ఎక్కువ జనాభా ఉన్న తండా పంచాయతీ లను సర్పంచ్ ఎన్నికలలో వేరే వారికి కేటాయించడాన్ని లంబాడీల ఐక్య వేదిక తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. యాభై శాతం కంటే ఎక్కువగా జనాభా ఉన్న పంచాయతీ లను ప్రజాస్వామ్య బద్ధంగా గిరిజనులకు గత ప్రభుత్వాలు కేటాయించడం జరిగిందని. రూరల్ జనాభా ఎక్కువ ఉన్న గిరిజనులకు వారి జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలు అయిన జడ్పీటీసీ లలో, జెడ్పీ చైర్మన్ లలో, ఎంపీటీసీ లలో, ఎంపీపీ లలో, సర్పంచ్ లలో, ఉప సర్పంచ్ లలో , వార్డు మెంబర్ లలో రిజర్వేషన్లు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు వెలువడిన రిజర్వేషన్ కేటాయింపులను చూస్తే ఎంత నిర్లక్ష్యంగా మాపై ఉన్న వివక్ష అర్థం ఔతుంది అని ధ్వజం ఎత్తారు. వెలువడిన రిజర్వేషన్లను గిరిజనులకు న్యాయం జరిగేలా వారం లోగా సరి దిద్దు కొని యాభై శాతం కంటే ఎక్కువ మా గిరిజన జనాభా ఉన్న సీట్లను మా గిరిజనులకే కేటాయించాలని అలాగే, ఇతర స్థానాల్లో పది శాతం రిజర్వేషన్ లను కేటాయించాలని లంబాడీల ఐక్య వేదిక ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇటు మున్సిపల్ ఎలక్షన్స్ లలో, కార్పొరేషన్ ఎలక్షన్ లలో, అలాగే జీహెచ్ఎంసి ఎన్నికలో కూడా ఇక్కడ జనాభా తక్కువ ఉంది అని మమల్ని విస్మరించి ఇవ్వాళ రూరల్ ప్రాంతాలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా మా పై కుట్ర చేయడాన్ని తీవ్రముగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ శంకర్ నాయక్,జోనల్ ఇంచార్జి భధ్రూలాల్,రవీందర్ నాయక్ మూడావత్ ,దేవ్ సింగ్ నాయక్, నార్యా నాయక్,రమేష్ నాయక్,శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, (జనంసాక్షి):** ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శనివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో 8వ జాతీయ పోషణ మాసం ప్రారంభించారు. ప్రధాని మాతృ వందన పథకం ప్రసూతి ప్రయోజనాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నారని అన్నారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మహిళలకు స్పెషలిస్ట్ వైద్యులచే వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు అందుబాటులో రానున్నాయని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆశా వర్కర్లకు యూనిఫామ్ చీరలు, పంపిణీ చేశారు. అంగన్వాడీ సిబ్బందికి పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి అలరించారు. ఎమ్మెల్యే మహిళలతో కలిసి బతుకమ్మ ఆడటంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, నాయకులు మునిమంద రమేష్, దావ రమేష్, బండి ప్రభాకర్, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండో వార్డులో క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం

**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 27(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ రెండో వార్డు తిలక్ నగర్ లో మాజీ వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ రాజు, వైద్యురాలు జాహ్నవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజు, నాయకుల రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వారాల కంటే ఎక్కువ రోజుకు దగ్గు లక్షణాలు కనిపిస్తే క్షయవ్యాధిగా గుర్తించి సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు.క్షయ వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి చికిత్స భత్యం ద్వారా ప్రతి నెల 1000 రూపాయలు ప్రభుత్వం ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకు లు కళ్యాణ్, కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసి 2 సందర్శించిన

- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్న జాదవ్



**భూపాలపల్లి, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. వెంకన్న జాదవ్, ఐ ఆర్ టి ఎస్ భూపాలపల్లి కేటీకే ఓసి-2 గనిని సందర్శించారు. కార్యక్రమంలో ఏరియా జీఎం భూపాలపల్లి రాజేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. పిట్ హెడ్ డెలివరీ మరింతగా పెంపు దిశగా చర్యలు తీసుకోవడం. ముఖ్యంగా జి 5 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, అధిక ప్రమాణాలతో బొగ్గు ఉత్పత్తి జరిగేలా సూచనలు చేశారు. జి 11 గ్రేడ్ బొగ్గును రామగుండం ప్రాంతానికి రవాణా చేసి రైలు డిస్పాచులు పెంపొందించేందుకు ప్రణాళికలు రూపొందించారు. అధికారులు ప్రస్తుత ఉత్పత్తి స్థితిని, రవాణా ఏర్పాట్లను, పిట్ హెడ్ డెలివరీ పెంపుకు తీసుకోవాల్సిన అదనపు చర్యలను సమీక్షించారు. రాబోయే రోజుల్లో కస్టమర్ల అవసరాలను తీర్చడమే కాకుండా, రైలు రవాణా సామర్థ్యాన్ని గరిష్ఠ స్థాయిలో వినియోగించుకోవాలి అని వెంకన్న జాదవ్ మాట్లాడి స్పష్టంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటుజీఎం కవీంద్ర, ఓసి టు పిఓ శ్యాంసుందర్, సేఫ్టీ ఆఫీసర్ నజీర్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**పరకాల, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** పరకాల పట్టణంలో శనివారం రోజున కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో 110 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కమిటీ చైర్మన్ డాక్టర్ పి రాజేశ్వర ప్రసాద్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి వర్యులు, మలి,తొలి దశ తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ కొరకు ఆయన వున్న స్వంత ఇల్లునే ఇచ్చిన గొప్ప త్యాగశీలి అని కొనియాడారు. బాపూజీ విగ్రహాన్ని రాష్ట్రములోనే అతి పెద్ద విగ్రహాన్ని పరకాల లో నెలకొల్పడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమములో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు బాసని దయాకర్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు దాసరి భిక్షపతి ,మాజీ కౌన్సిలర్లు పోరాండ్ల సంతోష్, చిదురాల దేవేందర్, ఏజీపి మెరుగు శ్రీనివాస్, చిట్స్ అధ్యక్షులురాచార్ల అశోక్, సతీష్, రాజేందర్, దార్న కుమారస్వామి,శ్రీధర్ పాల్గొన్నారు.

## దుర్గా మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

• ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని కేటీకే 1ఇంక్లైన్, కేటీకే ఓసీ 2 ప్రాజెక్టు ఆలయాల్లో నిర్వహించిన దుర్గా మాత పూజల్లో సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. అమ్మవారి కృపతో ప్రజలంతా దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే దుర్గా దేవిని వేడుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ లీడర్లు, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుక



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 27(జనంసాక్షి):** కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకొని ములుగు జిల్లా సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శాఖ ఆధ్వర్యం లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యం సర్దార్ సింగ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవికి రాజీనామా చేయడమే కాకుండా తన ఆస్తుల్ని తెలంగాణ ఉద్యమానికి అంకితం చేయడం గొప్ప త్యాగానికి నిదర్శనమని అన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ విముక్తి ఉద్యమంలో ఆయన భాగస్వామిగా ఉండటం యువతకు ప్రేరణ కలిగించే విషయం అని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలను కొత్త తరానికి చేరవేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. కార్యక్రమానికి ముందు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిప్ప అశోక్, మాజీ అధ్యక్షులు డిపి జనార్దన్, చేనేత సంఘం జిల్లా నాయకులు కందగట్ల సారయ్య, శ్రీ మర్కెండయ పరపతి సంఘం అధ్యక్షులు బాసని రాంమూర్తి, జిల్లా పద్మశాలి సంఘం సెక్రటరీ కె వేణుగోపాల్, పద్మశాలి సంఘానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సీనియర్ సిటిజెన్ చిందం రాజమల్లు, జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి బాంధవ్యులు , బీసీ శాఖకు చెందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరికి వెళ్తే జాగ్రత్తలు పాటించాలి

**బచ్చన్నపేట సెప్టెంబరు 27 (జనంసాక్షి):** మండల ప్రజలు సెలవుల్లో బయటికి వెళ్లేక్లు. విహారయాత్రలకు వెళ్లేటప్పుడు సెంట్రల్ లాక్ సిస్టం ఉండే తాళము. సెక్యూరిటీ అలారం. మిషన్ సెన్సార్ ఏర్పాటు చేసుకోవడం మంచిదని. స్థానిక పోలీసులు తెలిపారు. స్థానిక ఎస్సై చెన్నకేశవులు ఆధ్వర్యంలో శనివారము మండల కేంద్రంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు వాల్ పోస్టర్ ద్వారా ప్రజలకు పలు సూచనలతో ఉన్న పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్ళేటప్పుడు పోలీసు శాఖకు చెప్పాలని. ఇంటి ఆవరణలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎప్పటికప్పుడు ఆన్లైన్ మొబైల్ ద్వారా ఇంటి పరిసరాలను పరిశీలించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్. నవీన్ ఉన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

• భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని, నిజాయితీ, నిస్వార్థతకు ఆయన ఆదర్శనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మంజూర్ నగర్ లో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 1952లో తొలిసారి శాసనసభ్యుడిగా ఎన్నికై ఐదు సార్లు శాసనసభ్యునిగా, మంత్రిగా పని చేసిన బాపూజీ తెలంగాణ కోసం ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహనీయుడని అన్నారు. 1969లో మంత్రి పదవిని వదిలి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఆయన రాజకీయ నిబద్ధతకు నిదర్శనమని వివరించారు. బాపూజీ ఆశయాలు, సిద్ధాంతాలను అందరూ అనుసరించాలని సూచించారు. మహనీయుని సేవలు నేటి యువతకు తెలియాలనే సంకల్పంతో అధికారికంగా జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాపూజీని ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో



ఉన్నత విద్యను అభ్యసించి సమాజ సేవకులుగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో బాపూజీ పాత్ర చారిత్రాత్మకమని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తన జీవితాన్ని అర్పించిన మహనీయుడని, ఆయన ఆశయాలు భావి తరతరాలకు స్ఫూర్తినిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, అన్ని శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రోబోటిక్ టెక్నాలజి విద్యార్థులకు వరం

• ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

• వాజేడు మండలంలో ఏటీసీ భవనం ప్రారంభోత్సవం

**వాజేడు సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** మారుమూల ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు రోబోటిక్ టెక్నాలజీ స్కిల్ డెవలప్మెంట్ అందించడం ఈ ప్రాంత విద్యార్థులకు ఒక వరం అని భద్రాచలం శాసనసభ సభ్యులు తెల్ల వెంకటరావు అన్నారు. శనివారం వాజేడు మండల కేంద్రంలో గల ఐటిఐ ప్రాంగణంలో నిర్మించిన ప్రభుత్వం, టాటా కంపెనీ వారి సహకారంతో నిర్మించిన ఏ టి సి భవనమును అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే తెల్ల వెంకటరావుకు ఘన స్వాగతం పలుకుతూ వేదమంత్రాలతో రిబ్బన్ కట్ చేసి భవనమును ప్రారంభించారు. అనంతరం ఐటీడీఏ ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భద్రాచలం నియోజకవర్గానికి ప్రభుత్వం అందించిన సహాయ సహకారాల గురించి వివరిస్తూ తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రంలో ప్రారంభమైన 65 ఏ టి సి భవనాల గూర్చి వాటితో అందిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ గూర్చి ముఖ్యమంత్రి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. తర్వాత ఏ టి సి ద్వారా విద్యార్థులకు అందిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ గురించి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో మారుమూల గిరిజన విద్యార్థులకు రోబోటిక్ టెక్నాలజీ



అందించాలని ప్రభుత్వ సంకల్పానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. పారిశ్రామిక రంగంలో ఏటీసీ ద్వారా విప్లవాత్మకమైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిస్తుందని తెలియజేశారు. ఈ ప్రాంత విద్యార్థులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకొని జీవితములో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏటూర్ నాగారం ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో విజయ, ఎంపీ ఓ శ్రీకాంత్ నాయుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతులూరి ప్రసాద్ బాబు రాజు, మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, పిఏసిఎస్ అధ్యక్షులు ఎగ్గడి అంజయ్య, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, పాల్గొన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ బాపూజీ జయంతి వేడుకలు

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబరు 27 (జనంసాక్షి):** తెలంగాణ జాతిపిత, స్వాతంత్ర సమరయోధుడు, నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త బలహీన వర్గాలు స్ఫూర్తిదాత శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ బాపూజీ 110 వ జయంతి పురస్కరించుకోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సంఘ నాయకులు ఘనంగా నివాళుర్పించారు. సంఘం నాయకు లు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం. నిజాం నిరంకుశ వ్యతిరేఖ ఉద్యమం ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూ డు దశల ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన దేశ సేవకుడు ఆచార్య కొండ లక్షణ బాపూజీ అన్ని, ఆయన ఆశయసాధన కోసం మనమందరం కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడు కలను అధికారంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దండేపల్లి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు శంకర్, నాయకులు దేవయ్య, లక్ష్మణ్, శంకరయ్య, శ్రీనివాస్, రాజ్కుమార్, వెంకటపతి, తిరుపతి, శ్రీని వాస్. రామస్వామి, నబయ్య, దేవేందర్, సత్తయ్య, శ్రీనివాస్. శంకరవ్వ, చిలుకయ్య, లక్ష్మణ్, మంగ, రత్నమాల, ఉమదేవి, తదితరులు పాల్గొన్నారు.



## పిఎన్జిఓఎస్,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలోలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



ములుగు,సెప్టెంబర్ 27 (జనంసాక్షి): ములుగు జిల్లా లోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. ములుగు జిల్లా కేంద్రం లోని ఇరిగేషన్ ఆఫీస్ నుంచి 5ఫిట్ల ఎత్తు గల బతుకమ్మ ను ర్యాలీ లో తీసుకొని కలెక్టరేట్కు వెళ్లడం జరిగింది. ఘనం గా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. మహిళ అధికారులు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. తీరొక్క పూలతో ఘనం గా బతుకమ్మ పాటలను పాడుతూ బతుకమ్మ పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు పోలు రాజు, మహిళా యూనియన్ అధ్యక్షురాలు మరియు సెక్రటరీ మేడి చైతన్య గౌడ్, సీడీపీఓ శిరీష ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**శాయంపేట, సెప్టెంబర్ 27, (జనంసాక్షి):** ఆచార్య కొండా లక్ష్మణ బాపూజీ 110 జయంతి వేడుకలను మండల కేంద్రంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను పద్మశాలి కులస్తులతో పాటు, బీసీ కులస్తులు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దిడ్డి రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బేసి కులాల హక్కుల సాధన కోసం పోరాడిన మహనీయుడని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను గుర్తించి ఆయన జీవిత చరిత్రను ప్రభుత్వ పాఠ్యపుస్తకాలలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. భారతరత్న బిరుదును కూడా ఇప్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల శాఖ అధ్యక్షులు వంగరి సాంబయ్య, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, పద్మశాలి జిల్లా కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ బాసని బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు బాసని ప్రకాష్, నాయకులు రంగు మహేందర్, చిందం రవి,బాసని మార్కండేయ, శాంతా రవి, వలపదాసు చంద్రమౌళి, మామిడి మారుతి, బాసని సాయి కృష్ణ, తుమ్మ ప్రభాకర్, బాసని చంద్రమౌళి, శ్రీనివాస్, పరిమళ్ళ నోములేష్, చిందం సాయి , బాసని అఖిల్, చల్లా శ్రీనివాస్, బత్తుల శ్రీధర్,బీసీ నాయకులు వినుకొండ శంకరాచారి, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసు నిందితుడు తరుణ్ కిట్టు రిమాండ్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 27(జనంసాక్షి) :** గంజాయి కేసులో గత కొంత కాలంగా పోలీసులను తప్పించుకుంటూ పారిపో తున్న నిందితుడు తరుణ్ కిట్టును ముల్క నూర్ పోలీసులు అరెస్టు చేశారు. హుజు రాబాద్ గ్రామానికి చెందిన తరుణ్ కిట్టును ఎల్కతుర్తి సీఐ.పులి. రమేష్ ఆదేశాల మేరకు శనివారం ముల్కనూర్ ఎస్సై రాజు నేతృత్వంలో పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. కొప్పూరు గ్రామంలోని హనుమాన్ ఆలయం గుట్ట వద్ద దాచుకుని ఉన్న తరుణ్ కిట్టును అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రాజు వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో చురుకుదనం కనబరిచిన కానిస్టేబుల్ నీరం జ్ను సీఐ రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో కానిస్టేబుల్ మోహన్,నిరంజన్ ఉన్నారు.

## సింగరేణి కార్మికుడి అకాల మరణం

**భూపాలపల్లి, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** సింగరేణి కార్మికుడి అకాల మరణం భూపాలపల్లి ఏరియా సింగరేణి కేటీకే 5 ఇంక్లైన్ లో జనరల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బద్ధి శ్రీనివాస్ సుభాష్ కాలనీ బ్యారెక్స్ లో నివాసం ఉంటూ అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందారు వారికి భార్య రమాదేవి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న గని మేనేజర్ అనుగ్రహ నారాయన్ తక్షణమే దహన సంస్కారాల నిమిత్తం వారి కుటుంబానికి సింగరేణి తరపున ఏ ఐ టీ యూ సి కార్మిక గుర్తింపు సంఘం కేటీకే 5 ఇంక్లైన్ గని ఫీట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి 5000 రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో పి నారాయణమూర్తి. యూ కుమారస్వామి . నూకల చెంద్రమౌలీ . ఏ సదయ్య. ఎస్ తిరుపతి. ఈ వినయ్ కుమార్. సిహెచ్ నరేష్. బండ సుధాకర్. నాయుడు శీను. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 27(జనంసాక్షి):** ఏటూరునాగారం ఎంపీపీ, ఎస్సీ జనరల్, జడ్పీటీసీ ఎస్టీ జనరల్, గ్రామపంచాయతీ బీసీ జనరల్, ఖరారు చేసిన రిజర్వేషన్ స్థానాలు ప్రకటించి, ఇందులో మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా తీయడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు. ఏటూరునాగారం ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన ములుగు డిపిఓ దేవరాజ్. ఎంపీఓ కుమార్. ఆధ్వర్యంలో మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో వార్డు సభ్యులు స్థానాలకు డ్రా తీశారు. రిజర్వేషన్ల ప్రకటన, మహిళా రిజర్వేషన్ స్థానాలకు డ్రా ప్రక్రియ మొత్తంను వీడియోగ్రఫీ చేశారు. ఎంపీటీసీ లు చిన్న బోయినపల్లి ఎస్టీ మహిళ, ఏటూరునాగారం 01ఎస్సీ మహిళా, ఏటూరు నాగారం 2 బీసీ జనరల్, ఏటూరు నాగారం 3 బీసీ మహిళ, ఏటూర్ నాగారం 4 ఎస్టీ జనరల్, కొండాయి ఎస్సీ జనరల్, శంకరాజు పల్లి బీసీ మహిళ, రామన్నగూడెం బీసీ జనరల్, చల్పాక జనరల్, మండల గ్రామ పంచాయతీల రిజర్వేషన్ వివరాలు : అల్లంవారిగణపురం ఎస్టి మహిళా, చల్పాక ఎస్టి జనరల్, కొండాయి ఎస్టి మహిళా, షాపెల్లి ఎస్టి జనరల్, చిన్నబోయినపెల్లి ఎస్టి జనరల్, శివాపురం ఎస్టి మహిళా, ముల్లకట్ట ఎస్టి జనరల్, కోయగూడ ఎల్లాపూర్ ఎస్టి జనరల్, రామన్నగూడెం బిసి మహిళా, రోహీర్ ఎస్సీ జనరల్, శంకరాజుపల్లి ఓసీ జనరల్, ఏటూరునాగారం బీసీ జనరల్, రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగింది. వార్డుల వారీగా వార్డు సభ్యుల రిజర్వేషన్లు సైతం ఖరారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు చిటమట రఘు, గంపల శివకుమార్, వావిలాల నరసింహారావు, వావిలాల చిన్న ఎల్లయ్య, ముక్కెర లాలయ్య, గండపల్లి సత్యం, కాజా పాషా, భోజరావు, చంద్రబాబు, మధు, ఎండి దావూద్, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకి పాలాభిషేకం



**మహదేవపూర్, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయిస్తూ జీవోనువిడుదల చేసినందున మహదేవపూర్ మండలం ఓబిసి మండల అధ్యక్షులు పోలు మొండయ్య ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్. కోట రాజబాబు. సింగల్ విండో చైర్మన్ చల్లతిరుపతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళానాయకురాలు మాజీ ప్రజాప్రతినిధులు హాజరై మహాదేవపూర్ ప్రధాన కూడలి శ్రీ పాదచౌరస్తావద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.చిత్రపటానికి పాలభిషేకం చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఓబిసి పక్షాన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఇచ్చిన అమీర్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలు శాతం బీసీలకు రిజర్వేషన్ జీవో కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఐటీ శాఖ మినిస్టర్ శ్రీధర్ బాబుకు బీసీ మినిస్టర్ కొన్నం ప్రభాకర్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీలు.ఎమ్మెల్యే లకు అన్ని రాజకీయ పార్టీలు బీసీ సంఘా లు ప్రభుత్వం ఇచ్చిన గ్రూపు సహకరించగలరని అందరికీ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల డి తప్పిన ప్రమాదం

**పరకాల, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** ఆర్టీసీలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ప్రమాదం నుండి బయటపడ్డ సంఘటన శనివారం రోజున పరకాల పట్టణంలో జరిగింది. స్థానికులు ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం పరకాల డిపోకు చెందిన బస్సు గిద్ద ముత్తారం నుండి పరకాల కు వస్తున్న క్రమంలో పట్టణంలోని కనకదుర్గ గుడి పక్కన బస్సుకు కారు రాసుకుంటూ వెళ్లడంతో డ్రైవర్ సడన్గా బ్రేక్ వేశారు. ఈ క్రమంలో వెనక వస్తున్న భూపాలపల్లి డిపోకు చెందిన బస్సు హనుమకొండకు వెళ్తుండగా ముందున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. దీంతో బస్సు అద్దాలు పగిలి అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు 108 సహాయంతో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.




## లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ

- సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయండి
- లంబాడీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర నేత బానోత్ రామన్న నాయక్



**గూడూరు,సెప్టెంబర్ 27(జనంసాక్షి):** లంబాడీలు వలసవాదులు కాదు,ఈ నేల మూలవాసులే అని లంబాడీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర నేత బానోత్ రామన్న నాయక్ అన్నారు.గిరిజన తెగలకు కవాల్సిన హక్కుల సాధన కోసం లంబాడీ సమాజం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలంటూ కొంతమంది ఆదివాసులు సుప్రీంకోర్టులో వేసిన కేసు పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు."లంబాడీలు ఈ నేల అసలైన మూలవాసులని. మన హక్కులను మనమే కాపాడుకోవాలని" బానోత్ రామన్న నాయక్ పేర్కొన్నారు. నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లంబాడీల ఆత్మగౌరవ సభను ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.లంబాడీ సమాజం మొత్తానికి ఈ సభ గర్వకారణమై, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద వేలాదిగా లంబాడీలతో భారీ ర్యాలీ అనంతరం భాహిరంగ సభ జరగనుందని,ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి బంజారా ప్రతినిధులు, సంఘ నాయకులు,యూవతి యువత పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. "ప్రతి లంబాడీ బిడ్డా ఈ సభలో పాల్గొని తమ హక్కుల కోసం గొంతెత్తి,లంబాడీల సమాజం ఐక్యంగా నిలబడితే ఎవరూ మన గౌరవాన్ని దెబ్బతీయలేరని " రామన్న నాయక్ పిలుపునిచ్చారు.

## ఓవర్సీస్ విద్యా నిధికి దరఖాస్తుల ఆహ్వానం

**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 27(జనంసాక్షి):** విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే పేద ఎస్సీ విద్యార్థులు 'అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఆర్థిక సాయం పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె కొమరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్ తదితర దేశా ల్లోని విశ్వ విద్యాలయాల్లో చదవాలనుకునే వారికి ఈ పథకం కింద రూ 20 లక్షల ఉపకార వేతనం మంజూరు చేస్తామన్నారు. ఎంపికైన అభ్యర్థు లకు ఉచిత వీసా, ఓవైపు విమాన ప్రయాణ ఛార్జీలు చెల్లిస్తామన్నారు. అభ్యర్థులు జీఆర్/జీమ్యాట్ లేదా టోఫెల్లలలో అర్హత మార్కులతో పాటు, డిగ్రీ, పీజీలో 60శాతం మార్కులు సాధించి, గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుంచి ప్రవేశపత్రం పొంది ఉండాలన్నారు. అర్హత ఉన్న అభ్యర్థులు నవంబర్ 19 లోపు www.telanganaepass.cgg.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# ఎంపిటిసి, సర్పంచ్ స్థానాల రిజర్వేషన్ల కేటాయింపు

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 27 (జనంసాక్షి) : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు పై ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రావుతో కలిసి మంచిర్యాల డివిజన్ పరిధిలోని 9 మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాల కొరకు ఎస్.సి., ఎస్.టి., బి.సి., జనరల్ రిజర్వేషన్లకు కేటాయింపు జరిగిందని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ స్థానాల కేటాయింపులో భీమారం మండలంలో 2 ఎస్.టి., 3 ఎస్.సి., 4 బి.సి., 2 జనరల్ స్థానాలు,



చెన్నూరు మండలంలో 2 ఎస్.టి., 11 ఎస్.సి., 12 బి.సి., 5 జనరల్ స్థానాలు, దండేపల్లి మండలంలో 11 ఎస్.టి., 4 ఎస్.సి., 9 బి.సి., 6 జనరల్ స్థానాలు, హాజీపూర్ మండలంలో 4 ఎస్.టి., 3 ఎస్.సి., 3 బి.సి., 2 జనరల్ స్థానాలు, జైపూర్ మండలంలో 1 ఎస్.టి., 8 ఎస్.సి., 8 బి.సి., 3 జనరల్ స్థానాలు, జన్నారం మండలంలో 9 ఎస్.టి., 6 ఎస్.సి., 10 బి.సి., 4 జనరల్ స్థానాలు, కోటపల్లి మండలంలో 3 ఎస్.టి., 12 ఎస్.సి., 12 బి.సి., 4 జనరల్ స్థానాలు, లక్సెట్టిపేట మండలంలో 2 ఎస్.టి., 4 ఎస్.సి., 7 బి.సి., 5 జనరల్ స్థానాలు, మందమర్రి మండలంలో 2 ఎస్.టి., 3 ఎస్.సి., 4 బి.సి., 1 జనరల్ స్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎం.పి.టి.సి. స్థానాల కేటాయింపులో భీమారం మండలంలో 1 ఎస్.టి., 1 ఎస్.సి., 2 బి.సి., 1 జనరల్ స్థానాలు, చెన్నూరు మండలంలో 1 ఎస్.టి., 3 ఎస్.సి., 4 బి.సి., 1 జనరల్ స్థానాలు, దండేపల్లి మండలంలో 1 ఎస్.టి., 3 ఎస్.సి., 6 బి.సి., 4 జనరల్ స్థానాలు, హాజీపూర్ మండలంలో 1 ఎస్.టి., 2 ఎస్.సి., 3 బి.సి. స్థానాలు, జైపూర్ మండలంలో 4 ఎస్.సి., 4 బి.సి., 2 జనరల్ స్థానాలు, జన్నారం మండలంలో 2 ఎస్.టి., 4 ఎస్.సి., 6 బి.సి., 3 జనరల్ స్థానాలు, కోటపల్లి మండలంలో 1 ఎస్.టి., 3 ఎస్.సి., 4 బి.సి., 1 జనరల్ స్థానాలు, లక్సెట్టిపేట మండలంలో 2 ఎస్.సి., 3 బి.సి., 3 జనరల్ స్థానాలు, మందమర్రి మండలంలో 1 ఎస్.టి., 1 ఎస్.సి., 2 బి.సి., 1 జనరల్ స్థానాలు కేటాయించడం జరిగిందని, నిబంధనల ప్రకారం మహిళలకు స్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ



నిర్మల్ రూరల్, సెప్టెంబర్27 (జనం సాక్షి) : నిర్మల్ పట్టణంలోని విశ్వనాథ్ పేట్ కాలనీలో రూ. 22.77 లక్షలతో శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి శనివారం భూమి పూజ చేసారు. ముందుగా వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్,మెడిసెమ్మ రాజు,పట్టణ బీజేపీ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన నిర్మల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్



నిర్మల్ రూరల్, సెప్టెంబర్27(జనం సాక్షి) : నిర్మల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తోట సురేందర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుంకరి సాయి, నరేందర్,నవీన్,సాదం అరవింద్,భూపతి రెడ్డి, నారాయణ రెడ్డి, ఆనంద్, నరేష్,శ్రావణ్,గంజి రాజు, భరత్,ఒడ్నాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బాపూజీ కృషి

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి కలెక్టర్ తో కలిసి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు పద్మశాలి కుల సంఘ పెద్దలు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## గ్రామాల వారీగా రిజర్వేషన్ల ఖరారు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 27 (జనం సాక్షి): చెన్నారావుపేట మండలంలో గ్రామాల వారిగా ఎంపిటిసి, సర్పంచుల రిజర్వేషన్లను డిప్యూటీ డిస్ట్రిక్ ఎలక్షన్ అథారిటీ, నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి, అసిస్టెంట్ డిస్ట్రిక్ ఎలక్షన్ అథారిటీ, చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణిలు ఖరారు చేసినట్లు ప్రకటించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రిజర్వేషన్ల ప్రక్రియను నిర్వహించి ప్రకటనను విడుదల చేశారు. ఎంపిటిసి స్థానాలు గ్రామాల వారిగా ఉప్పరపల్లి-బీసీ మహిళ, కోనాపురం-ఎస్టీ మహిళ, లింగాపురం-బీసీ జనరల్, చెన్నారావుపేట-బీసీ జనరల్, ఖాదర్ పేట-జనరల్ మహిళ, అమీనాబాద్-ఎస్టీ జనరల్, లింగగిరి-ఎస్టీ మహిళ, జల్లి-బీసీ మహిళ, భోజెర్వ్యా-బీసీ జనరల్, పాపయ్యపేట-ఎస్టీ జనరల్, ఎల్లాయిగూడెం-ఎస్సీ జనరల్ రిజర్వేషన్లు, గ్రామాల వారీగా సర్పంచ్ స్థానాలు జోజిపేట నారాయణ తండా -ఎస్టీ జనరల్, అక్కల్ చెడ -ఎస్టీ మహిళ, తిమ్మరాయినిపహాడ్-ఎస్టీ జనరల్, కోనాపురం-ఎస్సీ జనరల్, అమీనాబాద్-ఎస్సీ జనరల్, ఉప్పరపల్లి-ఎస్సీ మహిళ, భోజేర్వ్యా-బీసీ జనరల్, లింగగిరి-బీసీ మహిళ, లింగాపురం-బీసీ మహిళ, జల్లి-బీసీ మహిళ, పాపయ్యపేట-బీసీ జనరల్, చెన్నారావుపేట-బీసీ మహిళ, ఎల్లాయగూడెం-బీసీ జనరల్, ఖాదర్ పేట-జనరల్ మహిళ, గొల్లపల్లి-జనరల్ మహిళ, బాపునగర్-జనరల్, బోడ మాణిక్యం తండా-జనరల్, 16చింతల తండా-ఎస్టీ జనరల్, అమ్మ తండా-ఎస్టీ జనరల్, చెరువుకొమ్ము తండా-ఎస్టీ జనరల్, ధర్మ తండా-ఎస్టీ జనరల్, గొల్లభామ తండా-ఎస్టీ జనరల్, జీడిగడ్డ తండా-ఎస్టీ మహిళ, కాల్ నాయక్ తండా-ఎస్టీ జనరల్, కందిగడ్డ తండా-ఎస్టీ మహిళ, పత్తి నాయక్ తండా-ఎస్టీ మహిళ, పుల్లయ్యబోడు తండా-ఎస్టీ మహిళ, శంకరం తండ-ఎస్టీ మహిళ, సూర్యపేట తండ-ఎస్టీ మహిళ, తోపనగడ్డ తండ-ఎస్టీ మహిళ రిజర్వేషన్లను అదేవిధంగా చెన్నారావుపేట ఎంపీపీ స్థానం జనరల్ మహిళ, జడ్పిటిసి స్థానం జనరల్ మహిళకు ఖరారు చేసినట్లు వారు తెలిపారు.

## మద్యం షాపులకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 27 (జనం సాక్షి) : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 2025-27 సంవత్సరాలకు గాను మద్యం షాపుల నిర్వహణకు సంబంధించి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ %౯% ఎక్సైజ్ శాఖ అధికారి బి. జ్యోతి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 32 షాపుల గాను దరఖాస్తులను ఆసక్తి గల వారి నుంచి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 26నుండి అక్టోబర్ 18 వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. దరఖాస్తు చేసుకునేవారు ధరావత్ గా రు.3 లక్షలు చెల్లించాలని తెలిపారు. అక్టోబర్ 23వ తేదీన లక్కీ డ్రా ద్వారా లబ్దిదారుల ఎంపిక చేస్తున్నట్లు వివరించారు. వివరాలకు87126 58783. , ,87126 58784 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఇంటి గోడలు నేలమట్టం



నల్లబెల్లి, సెప్టెంబర్ 27 ( జనంసాక్షి): గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన ఆవుల రమేష్, కళ్ళేపెల్లి పూలమ్మ ఇంటి గోడలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. సమయానికి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని బాధితులు తెలిపారు. ఇంటి గోడలు కూలిన బాధితులను ప్రభుత్వం ఆదుకొని పక్కా ఇల్లు నిర్మించాలని గ్రామస్తులు కోరారు.

## బిజేపిలో చేరిన అయోధ్యాపురం గ్రామ యువకులు

గూడూరు,సెప్టెంబర్27(జనంసాక్షి): దేశ ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న,సంక్షేమ,అభివృద్ధి పథకాలకు, ఆకర్షతులై భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు,జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి వెంకన్న అన్నారు.శనివారం గూడూరు మండలంలోని అయోధ్యపురం గ్రామానికి చెందిన గంధసిరి దిలీప్,కొల ముక్తేశ్వర్,వారితో పాటు మరీ కొంతమంది యువకులు ముత్యం సురేష్,బూత్ అధ్యక్షులు సాయి, మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్ల అధ్యక్షతన సమావేశంలో బీజేపీ పార్టీలో చేరారు.అనంతరం వారికి కండువాలు కప్పి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ లో చేరుతున్నారని,పార్టీని నమ్ముకొని వచ్చిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్,గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్,మండల ప్రధాన కార్యదర్శి నల్లగొండ అనిల్,రవి,దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు

హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్

వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 27 (జనం సాక్షి) : హనుమకొండ కలెక్టరేట్ లో ఎంపీపీ, జడ్పీటీసీ ఖరారు చేసిన రిజర్వేషన్ స్థానాలు ప్రకటించి, ఇందులో మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా తీసిన కలెక్టర్ స్నేహ శబరీష్. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జిల్లాలోని 12 ఎంపిపి, 12 జడ్పిటిసి స్థానాలు ఉండగా ఇందులో మహిళా స్థానాలకు సంబంధించి రిజర్వేషన్లను డ్రా తీశారు. ముందుగా ఎంపీపీ స్థానాలకు సంబంధించి రిజర్వేషన్ల డ్రా తీయగా అనంతరం జడ్పీటీసీ స్థానాలకు డ్రా తీశారు. రిజర్వేషన్ల ప్రకటన, మహిళా రిజర్వేషన్ స్థానాలకు డ్రా ప్రక్రియ మొత్తంను వీడియోగ్రఫీ చేశారు.ఈ సందర్భంగా జడ్పీ సీఈవో రవి, డీఆర్డీవో మేన శ్రీను, డీటీవో శ్రీనివాస్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, కొలను సంతోష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నిశాంత్, రజినీకాంత్, శ్యామ్ సుందర్, కొట్టె ఏసోబు, ప్రవీణ్ కుమార్, నేహాల్, తదితరులు పాల్గొన్నారు.



## పరకాలలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్‌ల పంపిణీ

ఆత్మకూరు, సెప్టెంబర్ 27 (జనం సాక్షి): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడం అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఆత్మకూరు, మండలంకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి తెలిపారు, సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం అని, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్లికి వరం అని అన్నారు.



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు






**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 27 (జనం సాక్షి)** : వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవన ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరై ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కొండా బాపూజీ స్ఫూర్తిదాయాకమైన పాత్ర పోషించారని సీపీ తెలిపారు. కొండా బాపూజీ నివాళులు అర్పించిన వారిలో క్రైమ్స్ డీసీపీ గుణశేఖర్, అడిషనల్ డీసీపీ లు రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బాలస్వామి, శ్రీనివాస్ తో పాటు ఏసీపీలు, ఆర్.ఐ, ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**నడికూడ, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):** ప్రజల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం నడికూడ మండల కేంద్రంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రేవూరి పాల్గొన్నారు.వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు.

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 27(జనంసాక్షి) :** ములుగు జిల్లా సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శాఖ ఆధ్వర్యం లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యం సర్దార్ సింగ్ కార్యక్రమానికి ముందు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిప్ప అశోక్, మాజీ అధ్యక్షులు డిపి జనార్దన్, చేనేత సంఘం జిల్లా నాయకులు కందగట్ల సారయ్య, శ్రీ మర్కొండయ పరపతి సంఘం అధ్యక్షులు బాసని రాంమూర్తి, జిల్లా పద్మశాలి సంఘం సెక్రటరీ కె వేణుగోపాల్, పద్మశాలి సంఘానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సీనియర్ సిటిజెన్ చిందం రాజమల్లు, జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవ్యులు మరియు బీసీ శాఖకు చెందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 27 (జనంసాక్షి)** : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28వ వార్డు లక్ష్మీ నగర్ కాలనీలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు , శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి , బీసీ జేఏసీ నాయకుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు జంజీరల నారాయణ , దేవులపల్లి రామస్వామి , బొద్దున బాపూజీ , డీఎస్సీ బోస్ , మోతె రాందాస్, మామిడాల సత్యనారాయణ , అడిచర్ల రాజేశం , పరిష శ్రీనివాస్ , చిప్ప రామస్వామి , ఎనగంటి శ్రీనివాస్, వేముల అశోక్ , విశ్రాంత సంఘం నాయకులు గూడ రాజిరెడ్డి , చొప్పదండి బాపు , బిల్ల రాజయ్య , కె పోచయ్య , ప్రేమ్ రావు తదితరులు పాల్గొన్నారు..

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27(జనంసాక్షి):** స్వాతంత్ర్య సమర యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు రామకృష్ణాపూర్ పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వర్తక వ్యాపారుల గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వనం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆడేపు తిరుపతి నాయకులు మల్లేష్, సారంగ పాణి, లక్ష్మణ్, వెంకటస్వామి, లింగయ్య, అశోక్, సమ్మయ్య, ప్రకాష్, వెంకటేశం, సంతోష్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్ల ప్రకటన

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ప్రకటించారు. బెల్లంపల్లి మండలం ఎంపీపీ ఎన్నికల కోసం సోమగూడెం ఎస్సి మహిళా, చంద్రవెల్లి ఎస్సి జనరల్. ఆకెనపల్లి బీసీ మహిళా, చాకెపల్లి, బట్వాన్ పల్లి జనరల్. పాత బెల్లంపల్లి జనరల్, బుదకూర్దు, మాల గురిజాల జనరల్ గా నిర్ధారించారు. సర్పంచ్ ఎన్నికల కోసం ఆకెనపల్లి, సోమగూడెం ఎస్సి జనరల్ కాగా, చంద్రవెల్లి, అంకుశం ఎస్సి మహిళా. లింగాపూర్, గురిజాల, బుదాకలాన్, బట్వాన్ పల్లి బీసీ జనరల్. దుగ్నేపల్లి, పాత బెల్లంపల్లి, మాల గురిజాల బీసీ మహిళా. బుదాఖుర్దు, బచ్చయ్యపల్లి జనరల్ కాగా, లంబాడి తండా జనరల్ మహిళా. చాకెపల్లి ఎస్టీ మహిళా, పెర్కపల్లి ఎస్టీ జనరల్ గా రిజర్వేషన్లు ప్రకటించబడ్డాయి.

### నెన్నెల మండలంలో..

నెన్నెల మండలంలో స్థానిక నాయకుల ఊహకు అందకుండా రిజర్వేషన్లు ప్రకటించబడ్డాయి. ఎంపీపీ పరిధిలో నెన్నెల ఎంపీపీ స్థానం ఎస్సి జనరల్ గా ప్రకటించబడింది. నెన్నెల ఎంపీటీసీ స్థానం బీసీ మహిళ, గొల్లపల్లి, చిత్తపూర్ బీసీ జనరల్. మైలారం ఎస్టీ జనరల్. ఆవడం ఎస్సి జనరల్ కాగా, జంగాల్ పేట ఎస్సి మహిళాగా కేటాయించారు. గుండ్ల సోమారం జనరల్ మహిళా కేటాయించారు.

### సర్పంచుల రిజర్వేషన్లు..

నెన్నెల మండల సర్పంచుల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. నెన్నెల జనరల్ మహిళా, నందులపల్లి ఎస్సి మహిళా, ఘనపూర్ జనరల్, జోగాపూర్ బీసీ మహిళా, గొల్లపల్లి ఎస్సి మహిళా, మైలారం బీసీ జనరల్, చిత్తపూర్ ఎస్సి జనరల్, మెట్ పల్లి బీసీ మహిళా, గుండ్ల సోమారం బీసీ మహిళా, నర్వాయి పేట బీసీ జనరల్, జెండా వెంకటాపూర్ బీసీ జనరల్, ఆవడం ఎస్సి మహిళా, గంగారాం బీసీ జనరల్, కొత్తూరు బీసీ మహిళా, మన్నెగూడెం ఎస్టీ జనరల్, జంగాల్ పేట ఎస్టీ జనరల్, కోణంపేట ఎస్టీ మహిళా, కుష్ణపల్లి ఎస్సి జనరల్ గా రిజర్వేషన్లు ప్రకటించబడ్డాయి. రిజర్వేషన్ల ప్రకటనతో గ్రామాల్లో రాజకీయాలు ఉపందుకొనున్నాయి






## సౌత్ జోన్ అథ్లెటిక్స్లో కేసిరెడ్డిపల్లి గ్రామస్థుడికి రజతం

### సునీల్ కుమార్ ను అభినందించిన గ్రామస్తులు

**బచ్చన్నపేట సెప్టెంబర్ 27 ( జనం సాక్షి):** గుంటూరు జిల్లాలోని నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈనెల 23 నుంచి 25 వరకు నిర్వహించిన 36వ సౌత్ జోన్ అథ్లెటిక్స్లో బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామస్థుడు ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమ స్)కు చెందిన బీఏ ప్రథమ సంవత్సరం చదువు తున్న జి.సునీల్ కుమార్ 18 ఏళ్ల షాట్పుట్ వి భాగంలో రజత పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ తెలిపారు. ఈ సం దర్భంగా కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జితేందర్ రెడ్డి గ్రామస్థులు, కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ టి.కళ్యాణి, అధ్యాపక బృందం, బోధనేతర అభినందనలు తెలిపారు

## మండలంలో ఎంపీటీసీ సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లు ఖరారు

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 27 (జనం సాక్షి):** భీమదేవరపల్లి మండలంలోని గ్రామాలకు సంబంధించిన ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. కులవారీగా, లింగవారీగా కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి. ఎంపీటీసీ స్థానాలు ఎస్టీ (జనరల్): ఎర్రబెల్లి, ఎస్సీ (ఉమెన్): గట్ల నర్సింగాపూర్, ఎస్సీ (జనరల్) ముల్కనూర్-2, వంగర, బీసీ (జనరల్) భీమదేవరపల్లి, కొత్తకొండ,రత్నగిరి, బీసీ (ఉమెన్)కొత్తపల్లి మాణిక్యాపూర్ ముల్కనూర్-1, జనరల్ (పురుషులు) కొప్పూర్, మల్లారం ముస్తఫాపూర్, జనరల్ (ఉమెన్) రంగయ్యపల్లి, మొత్తంగా జనరల్ - 4 (ఇందులో 2 ఉమెన్), బీసీ - 6 (3 జనరల్, 3 ఉమెన్), ఎస్సీ- 3 (2 జనరల్, 1 ఉమెన్), ఎస్టీ - 1 (జనరల్) కేటాయించారు. ఈ కేటాయింపుల ప్రకారం రాబోయే ఎంపీటీసీ ఎన్నికల్లో అభ్యర్థులు బరిలోకి దిగనున్నారు. మండలంలోని 25 గ్రామపంచాయతీలకు సర్పంచ్ స్థానాల రిజర్వేషన్ ఖరారు చేశారు. ఎస్టీ రిజర్వేషన్ మహిళ - చంటయ్యపల్లి, జనరల్ - వీర్లగడ్డ తండా, ఎస్సీ మహిళ - గట్ల నర్సింగాపూర్, వంగర, జనరల్ - కొత్తకొండ, కొత్తపల్లి, రామ్నగర్, బీసీ మహిళ - ధర్మారం, మాణిక్యాపూర్, ముల్కనూర్, జనరల్ - భీమదేవరపల్లి, ఎర్రబెల్లి, కొప్పూర్, మల్లారం, మొత్తం కేటాయింపులు జనరల్ - 7 (3 మహిళలు, 4 సాధారణ), బీసీ - 11 (4 మహిళలు, 7 సాధారణ), ఎస్సీ - 5 (2 మహిళలు, 3 సాధారణ), ఎస్టీ - 2 (1 మహిళ, 1 సాధారణ), మొత్తం 25 గ్రామపంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారవడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం మరింత మారింది.

## అధైర్యపడద్దు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంది

### పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

**మల్హార్, సెప్టెంబర్ 27(జనం సాక్షి):** మండలం లోని కిషన్రావు పల్లె గ్రామానికి చెందిన కొరవైన రాజయ్య దశ దినకర్మ కు తాడిచర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రాజు నాయక్, చంద్రు నాయక్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడవుల మహేష్,ఆడవాళ్ళ శ్రీనివాస్, గారు మాజీ గ్రామ అధ్యక్షులు, బియ్యం రాజమౌళి, వారి కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.

## పాలకుర్తి మండలంలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఇవే...

పాలకుర్తి, సెప్టెంబరు 27(జనంసాక్షి) వచ్చే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచుల రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు. పాలకుర్తి జెడ్పీటీసీ (బీసీ మహిళ), ఎంపీపీ (బీసీ మహిళ)కు కేటాయించారు. పాలకుర్తి మండలంలో మొత్తం 17 ఎంపీటీసీ స్థానాలు, 38 సర్పంచు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఎంపిటిసి స్థానాల రిజర్వేషన్లు ఖరారు చేశారు. 3 ఎస్టీ రిజర్వు స్థానాలున్నాయి. దరెపల్లి (ఎస్టీ జనరల్), చెన్నూరు (ఎస్టీ మహిళ), మంచుప్పుల (ఎస్టీ జనరల్) కెటాయించారు. 3 ఎస్సీ రిజర్వు స్థానాలున్నాయి.

లక్ష్మీనారాయణపురం (ఎస్సీ మహిళ), బమ్మెర -1( ఎస్సీ జనరల్), వావిలాల (ఎస్సీ జనరల్) కేటాయించారు. 7 బీసీ స్థానాలను కెటాయించారు. వల్మిడి (బీసీ మహిళ), పాలకుర్తి -2 (బీసీ మహిళ), ఈరవెన్ను (బీసీ జనరల్), ముత్తారం (బీసీ జనరల్), తొర్రూరు (బీసీ జనరల్), విస్నూరు (బీసీ మహిళ), గూడూరు (బీసీ జనరల్)గా ఉన్నాయి. 4 జనరల్ కు కెటాయించారు. పాలకుర్తి -1(జనరల్), మల్లంపల్లి (జనరల్), బమ్మెర 2(జనరల్ మహిళ), కొండాపురం (జనరల్ మహిళ) కెటాయించారు.

పాలకుర్తి మండలంలో మొత్తం 38 గ్రామ పంచాయతీలకు గాను అధికారులు రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఎస్టీ రిజర్వు 11 స్థానాలున్నాయి. చీమలబాయి తండా (ఎస్టీ జనరల్), సిరిసన్నగూడెం (ఎస్టీ జనరల్), నారబోయినగూడెం (ఎస్టీ జనరల్), నర్సింగపురం తండా (ఎస్టీ మహిళ), బీక్యానాయక్ పెద్దతండా (ఎస్టీ మహిళ), మేకల తండా (ఎస్టీ జనరల్), పెద్దతండా (కే) (ఎస్టీ జనరల్), దుబ్బతండా (టీ) (ఎస్టీ మహిళ), దుబ్బతండా (ఎస్పీ) (ఎస్టీ మహిళ), టీఎస్కతండా (ఎస్టీ మహిళ), కిష్టపురం తండా (ఎస్టీ జనరల్)

బీసీ ఖరారు చేసిన స్థానాలు 13...

పాలకుర్తి (బీసీ మహిళ), బమ్మెర (బీసీ మహిళ), అయ్యంగారిపల్లి (బీసీ మహిళ), మంచుప్పుల (బీసీ మహిళ), గూడూరు (బీసీ జనరల్), ముత్తారం (బీసీ మహిళ), విష్ణువురం (బీసీ మహిళ), హర్యాతండా (బీసీ జనరల్), చెన్నూరు (బీసీ జనరల్), మల్లంపల్లి (బీసీ జనరల్), శాతాపురం (బీసీ జనరల్), కోతులబాదు (బీసీ జనరల్), గోపాలపురం (బీసీ జనరల్) కెటాయించారు.

ఎస్సీ రిజర్వు స్థానాలు 6...

కొండాపురం (ఎస్సీ జనరల్), ఈరవెన్ను (ఎస్సీ జనరల్), తొర్రూరు (ఎస్సీ జనరల్), వావిలాల (ఎస్సీ మహిళ), దద్దెపల్లి (ఎస్సీ మహిళ), తిర్మలగిరి (ఎస్సీ మహిళ) కెటాయించారు.

జనరల్ స్థానాలు 8 : రాఘవాపురం (జనరల్ మహిళ), విస్నూరు (జనరల్ మహిళ), లక్ష్మీనారాయణపురం (జనరల్), తీగారం (జనరల్), వల్మిడి (జనరల్ మహిళ), పెద్దతండా (బీ) (జనరల్), గుడికుంటతండా (జనరల్ మహిళ), మైలారం (జనరల్) స్థానానికి కెటాయించారు.